Website Link: prgi.gov.in

*No.TS/4/2020-Title (RNI)*

**Office of Registrar of Newspapers for India**
(M/o Information & Broadcasting)
9th Floor, Soochna Bhawan, CGO Complex,
Lodhi Road, New Delhi-110003.

Dated 08/09/2020

# NOTICE TO PUBLISHERS

**Subject: Title Verification Guidelines reg.**

The Title verification guidelines as amended on 08.09.2020 by the competent authority is attached. Following may kindly be noted:

(i) The amended guidelines will be effective from today (i.e. 08.09.2020), except for (ii) below

(ii) The *Clause 16(a)* of the guidelines shall be effective from 01st January 2021 or, if notified otherwise

(iii) The guidelines are now made available in Urdu, Gujarati, Marathi, Bengali, Odia, Assamese, Kannada, Telugu, Malayalam and Tamil languages, in addition to Hindi and English.

(Joyce Philip)
Asst. Press Registrar

No. TS/4/ 2020/Title/RNI

భారత ప్రభుత్వం

రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్ పేపర్స్ ఫర్ ఇండియా వారి కార్యాలయం

(సమాచార మరియు ప్రసార మంత్రిత్వ శాఖ)

9వ అంతస్థు, సూచనా భవన్, సిజిఒ భవన సముదాయం,

లోధీ రోడ్డు, న్యూ ఢిల్లీ – 110003

***

తేదీ: సెప్టెంబర్ 08, 2020

**వార్తా పత్రికల టైటిల్స్ ధృవీకరణ కోసం మార్గదర్శకాలు**

(1) ప్రెస్ అండ్ రిజిస్ట్రేషన్ ఆఫ్ బుక్స్ చట్టం, 1867 'వార్తా పత్రికల' నమోదుకు వీలు కల్పిస్తుంది. 'ప్రజా సమాచారం లేదా ప్రజా సమాచారంపై వ్యాఖ్యానం గల ఏదైనా నిర్ణీతకాల ముద్రణ' వార్తాపత్రికగా నిర్వచించబడింది.

(2) ఒక వార్తాపత్రికను ప్రచురించాలని కోరుకునే ఏ వ్యక్తి అయినా, నిర్దేశిత అథారిటీ వద్ద ప్రతిపాదిత పేరు/పేర్లతో సహా

ఎ) ఆ పేరు (టైటిల్) లేదా దాన్ని పోలిన పేరు ఒక రాష్ట్రంలో ఏ భాషలోనూ, లేక

బి) భారతదేశం మొత్తంలో అదే భాషలో ఇప్పటికే ఆ పేరు లేదా దాన్ని పోలినది లేదని ప్రెస్ రిజిస్ట్రార్ నుంచి తెలుసుకున్న తర్వాత సదరు డిక్లరేషన్ ను నిర్ధారిస్తుంది.

(3) పేరు (టైటిల్) ధృవీకరణ కోసం దరఖాస్తు చేసే ముందు, **RNI** వెబ్ సైట్ మెనులోని **'Verified Titles/Title Search'** లింకులో అందుబాటులో ఉన్న ధృవీకరించిన టైటిల్స్ సమగ్ర జాబితాను దరఖాస్తుదారు పరిశీలించాలి. ప్రతిపాదిత టైటిల్స్ ఆర్ఎన్ఐ ఇప్పటికే ధృవీకరించిన పేర్లలా లేదా వాటిని పోలిన విధంగా లేవని నిర్ధారించుకోవాలి.

ఆర్ఎన్ఐ వెబ్ సైట్ లో కనిపించే టైటిల్స్ ఇప్పటికే ధృవీకరించబడినవి. దాని అర్థం ఆ 'ధృవీకరించిన టైటిల్స్' జాబితాలో లేని టైటిల్స్ కచ్చితంగా అందుబాటులో ఉన్నాయని కాదు.

ఒక పేరును ఆమోదించే లేదా తిరస్కరించే తుది అధికారం ప్రెస్ రిజిస్ట్రార్ వద్ద ఉంటుంది.

(4) వార్తాపత్రికలు/ నిర్ణీత కాలవ్యవధి ప్రచురణల (పీరియాడికల్స్)పేరు ధృవీకరణ కోసం ఆన్‌లైన్ పద్ధతిలో మాత్రమే దరఖాస్తు చేయాలి. దరఖాస్తు ఫారం ఆర్ఎన్ఐ వెబ్‌సైట్

**http//www.rni.nic.in**. లో ఉంది. దరఖాస్తు ముద్రిత కాపీని సంబంధిత అధారిటీ (జిల్లా మేజిస్ట్రేట్/ సంబంధిత జిల్లా ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్) ద్వారా ఆర్ఎన్ఐ కి పంపవచ్చు.

(5) టైటిల్ దరఖాస్తును పంపే అధారిటీ ముద్ర, సంతకం దరఖాస్తులోని ప్రతి పేజీ పైనా స్పష్టంగా, విశదంగా ఉండాలి.

(6) టైటిల్ ధృవీకరణ కోసం జిల్లా మేజిస్ట్రేట్/నిర్దేశిత అధారిటీ పంపే టైటిల్ దరఖాస్తుల అసలు (ఒరిజినల్) కాపీలు మాత్రమే ఆర్ఎన్ఐ లో ప్రాసెస్ చేయబడతాయి. **ఫోటోకాపీలు పరిగణనలోకి తీసుకోబడవు**. టైటిల్ దరఖాస్తులో ఎలాంటి దిద్దుబాట్లు లేదా తెల్ల ఫ్లూయిడ్ వాడకం లేదా కొట్టివేత/మళ్ళీ రాత అనుమతించబడవు.

(7) ఒక దరఖాస్తులో ఒకటి కంటే ఎక్కువ భాషలను ప్రస్తావిస్తే, ఆ దరఖాస్తు ద్విభాష/ బహుభాషా వార్తాపత్రిక కోసం పంపినదిగా భావించబడుతుంది. అందుకు అనుగుణంగానే ధృవీకరరణ ప్రకియ ఉంటుంది.

(8) ఒక వార్తాపత్రిక లేదా ప్రచురణ ఒకే భాషలో ఉండవచ్చు, అది ద్విభాష లేక బహుభాషా ప్రచురణ కావచ్చు. ఆ ప్రచురణ ద్విభాష లేదా బహుభాషా ప్రచురణ అయినప్పుడు, టైటిల్ ధృవీకరణ జరిగిన అన్ని భాషల్లోనూ వార్తలు/వ్యాసాలు ఉండాలి. వేర్వేరు భాషలలో విడివిడిగా ప్రచురణలు తీసుకురావాలంటే, ప్రతి ప్రచురణకూ ప్రత్యేకంగా దరఖాస్తులు సమర్పించాల్సి వుంటుంది.

(9) **ఇప్పటికే ఉన్న ఓ పత్రిక అదే రాష్ట్రంలో అదే భాషలో వేరే జిల్లాలో కొత్త ముద్రణ (ఎడిషన్) తీసుకురావాలంటే, ముందస్తుగా టైటిల్ ధృవీకరణ అవసరం లేదు.** ప్రచురణకర్త నేరుగా డిక్లరేషన్ దాఖలు చేసి అప్పుడు రిజిస్ట్రేషన్ నెంబర్ మరియు సర్టిఫికెట్ జారీ కోసం అవసరమైన పత్రాలను ఆర్ఎన్ఐ కి సమర్పించవచ్చు. అయితే, ఆ ప్రతిపాదిత కొత్త ఎడిషన్ మరొక రాష్ట్రం నుంచి లేదా వేరే భాషలో (అదే రాష్ట్రంలో గానీ లేక ఇతర రాష్ట్రం నుంచి గానీ) ఉంటే, ముందస్తు టైటిల్ ధృవీకరణ అవసరం.

(10) ఒక నిర్దిష్టమైన భాష, రాష్ట్రం మరియు నిర్ణీతకాల ప్రచురణ (పీరియాడిసిటీ)లో ఒక టైటిల్ యజమాని అయిన దరఖాస్తుదారు.. అదే టైటిల్ యాజమాన్యంపై మరో భాషలో, రాష్ట్రంలో పీరియాడిసిటీలో ప్రచురింపబడే మరో టైటిల్ పై ఎటువంటి సహజమైన హక్కు కలిగి ఉండరు.

(11) ముందే సొంతమైన టైటిల్ ను మరొక రాష్ట్రం, భాష లేదా పీరియాడిసిటీకి ధృవీకరించడమన్నది లభ్యతను బట్టి మార్గదర్శకాలను అనుసరించి జరుగుతుంది.

**(12)** ఆర్ఎన్ఐ రికార్డులలో ఇప్పటికే తమ పేరిట ప్రచురణలను నమోదు చేసుకున్న అటువంటి దరఖాస్తుదారులు, **తాజా టైటిల్స్ కోసం దరఖాస్తు చేసే ముందే రిజిస్టర్డ్ ప్రచురణలకు సంబంధించిన తాజా వార్షిక నివేదికలను** ఆర్ఎన్ఐ **కార్యాలయంలో తప్పనిసరిగా దాఖలు చేయాలి.**

(13) టైటిల్ ధృవీకరణ కోసం పెట్టే దరఖాస్తులు ఏ అంశంలో అసంపూర్తిగా ఉన్నా వాటిని తిరస్కరిస్తారు.

(14) టైటిల్ ధృవీకరణ కోసం దరఖాస్తుల ప్రాసెసింగ్ లో ప్రెస్ రిజిస్ట్రార్ అవలంబించే స్థూల ప్రమాణాలు ఈ కింద ఇవ్వబడ్డాయి:

ఎ) ఒక రాష్ట్రంలో ఏ భాషలోనైనా ఉన్న అదే టైటిల్ లేదా దాన్ని పోలిన టైటిల్ లేదా భారతదేశం మొత్తంలో అదే భాషలోని అదే లేదా దానిని పోలిన టైటిల్ ధృవీకరించబడదు.

బి) ఓ విదేశీ వార్తాపత్రిక/మ్యాగజైన్ టైటిల్ యజమాని నుంచి చెల్లుబాటయ్యే లైసెన్సు ఒప్పందం పొందకపోతే.. అదే టైటిల్ లేదా దాన్ని పోలిన టైటిల్ ధృవీకరణ జరగదు.

సి) ఒక దరఖాస్తుదారు తనకు గతంలో కేటాయించిన టైటిల్స్ ను నమోదు చేసుకున్న తర్వాత మాత్రమే కొత్త టైటిల్స్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.

డి) దరఖాస్తుదారులు ఒకే సమయంలో మూడు కంటే ఎక్కువ టైటిల్ దరఖాస్తులను సమర్పించకూడదు. ఒకే దరఖాస్తుదారు నుంచి మూడు కంటే ఎక్కువ దరఖాస్తులు వస్తే, అందులో మూడు దరఖాస్తులు మాత్రమే పరిగణించబడతాయి. మిగిలినవి తిరస్కరించబడతాయి.

ఇ) 'మొదట వచ్చినవారికి ప్రాధాన్యత' ప్రాతిపదికన టైటిల్స్ ధృవీకరించబడతాయి, క్రింద పేర్కొన్న సందర్భాలలో మినహా:

i) ఓ విదేశీ టైటిల్ విషయంలో దరఖాస్తుదారు సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ నుంచి నిరభ్యంతర పత్రం (ఎన్ఒసి) సమర్పించినప్పుడు.

ii) కోర్టు లేదా మరే చట్టబద్ధమైన అథారిటీ నుంచైనా కట్టుబడవలసిన ఆదేశాలు వచ్చి, ఆ ఆదేశాలు/ఉత్తర్వులకు వ్యతిరేకంగా అప్పీలు చేయకూడదని నిర్ణయించిన సందర్భంలో.

iii) ప్రజా ప్రయోజనం దృష్ట్యా ప్రెస్ రిజిస్ట్రార్ ఆమోదంతో మరే ఇతర అంశంలోనైనా.

ఎఫ్) దరఖాస్తు నింపే సమయంలో దరఖాస్తుదారు చేసే అక్షర దోషాల కారణంగా టైటిల్స్ తిరస్కరణకు గురైతే దానికి ఆర్ఎన్ఐ బాధ్యత వహించదు.

జి) ప్రెస్ అండ్ రిజిస్ట్రేషన్ ఆఫ్ బుక్స్ చట్టం, 1867 లోని సెక్షన్ 1 కింద నిర్వచించిన వార్తాపత్రికలు, నిర్ణీత కాల ప్రచురణల (పీరియాడికల్స్)ను మాత్రమే ఆర్ఎన్ఐ నమోదు చేస్తుంది. ఈ క్రింది కేటగిరీల దరఖాస్తుదారుల నుంచి టైటిల్ ధృవీకరణ కోసం వచ్చే దరఖాస్తులు పరిగణనలోకి తీసుకోబడవు.

i) వార్తా సంస్థలు (ఏజెన్సీలు).

ii) ఫీచర్ ఏజన్సీలు.

iii) వార్తా వెబ్‌సైట్లు.

iv) న్యూస్ ఛానళ్లు.

v) డాట్ కామ్, డాట్ ఇన్, ఇ-, బ్లాగ్, పోర్టల్, ఫేస్ బుక్, ట్విట్టర్, ఆర్కుట్, లింక్డ్ ఇన్, యూట్యూబ్, యాహూ, గూగుల్, వికీపీడియా, వికీలీక్స్ వంటి పదాలను ఉపయోగించే టైటిల్స్ ప్రత్యామ్నాయాలు సహా ప్రచురణల ఎలక్ట్రానిక్ రూపాలు.

(15) ప్రతిపాదిత వార్తా పత్రికల కోసం కింది కేటగిరిలలోని టైటిల్స్ పరిగణనలోకి తీసుకోబడవు.

i) ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ సంస్థలు, విదేశీ ప్రభుత్వాలు, యుఎన్, డబ్ల్యుహెచ్ఒ, ఐఎల్ఒ తదితర అంతర్జాతీయ సంస్థల పేర్లు కలిగిన టైటిల్స్. ఇవి ఆ సంస్థలతో అనుబంధం ఉన్నట్లుగా తప్పుదారి పట్టిస్తాయి.

ii) కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వాల లేదా ఆయా ప్రభుత్వాల సంస్థల లేదా స్థానిక సంస్థల ప్రజా సంక్షేమ పథకాలతో అనుబంధాన్ని ఆపాదించుకునే టైటిల్స్.

iii) యాడ్/అడ్వర్టైజ్ మెంట్, క్లాసిఫైడ్, టెండర్, రియల్ ఎస్టేట్, క్యాలెండర్, పంచాంగం, మ్యాట్రిమోనియల్, ఎల్లో పేజెస్/పేజ్ (సాధారణంగా తెలుపు, గులాబీ వంటివి ముందు చేర్చి ఉంటాయి), గైడ్, డైరీ, జిస్ట్, ఫ్యాక్ట్ షీట్, బులెటిన్, పాంప్లెట్, బ్రోచర్, డైరెక్టరీ వంటి పదాలతో కూడిన టైటిల్స్, అలాంటి ప్రచురణల్లో **వార్తలు, అభిప్రాయాలు, వ్యాసాలు తదితరాలు ఉండవు**.

iv) బి2బి, ఎ2జడ్ తదితర సంక్షిప్తాలు లేదా సంక్షిప్త నామాలతో కూడిన టైటిల్స్.

v) పిక్టోగ్రాఫ్స్, వీడియోగ్రామ్స్, హాల్ మార్క్స్, లోగోలు, మోనోగ్రామ్స్, సంక్షిప్తాలు, ఫోనోగ్రామ్స్, ఇమోజీలు సహా **ఎలాంటి సంకేతాలు మరియు చిహ్నాలు** కలిగివున్న టైటిల్స్ అయినా ధృవీకరించబడవు.

vi) అక్షరాంకికాలు కాని (నాన్ ఆల్ఫా- న్యూమరిక్) కేరక్టర్లు - అంటే చిత్రాలు, చిహ్నాలు– గల టైటిల్స్.

vii) ప్రాథమికంగా అసంబద్ధంగా మరియు అర్ధరహితంగా ఉన్న టైటిల్స్ ధృవీకరించబడవు. ఏ విధమైన సంఖ్యలు మరియు +, *వంటి గణిత చిహ్నాలను పేరులో ఉపయోగించకూడదు. సప్తహిక్ వీక్లీ, సంధ్య ఈవెనింగ్, డెయిలీ దైనిక్ న్యూస్ తరహా అర్ధరహిత పద పొందికతో ఉండే పేర్లు కూడా ధృవీకరించబడవు.

viii) మతపరమైన శబ్దార్ధాలతో కూడిన పేర్లు, అశ్లీలంగా ఉన్న పేర్లు మరియు ప్రజల మనోభావాలను గాయపరిచే విధంగా ఉన్న పేర్లు ధృవీకరించబడవు.

ix) నేరం మరియు అవినీతి వంటి ప్రతికూల శబ్దార్ధాలను కలిగి ఉన్న లేదా దుర్వినియోగం చేసే అవకాశం ఉన్న పేర్లు ధృవీకరించబడవు.

x) ఎంప్లాయ్ మెంట్/ రోజ్ గార్/ కెరీర్/ జాబ్/ నౌకరీ వంటి పదాలతో కూడిన టైటిల్స్ కోసం సంస్థలు/ సొసైటీలు/ కంపెనీలు/ ట్రస్టులు మాత్రమే దరఖాస్తు చేయవచ్చు. వ్యక్తుల దరఖాస్తుల ఆధారంగా అలాంటి పేర్లుధృవీకరించబడవు.

xi) ''ద ఎంబ్లమ్ అండ్ నేమ్ (ప్రివెన్షన్ ఆఫ్ ఇంప్రాపర్ యూజ్) చట్టం 1950''ను ఉల్లంఘించే టైటిల్స్ ధృవీకరించబడవు.

xii) ఏదైనా **జాతీయ చిహ్నం, జాతీయ నినాదంలా** లేదా వాటిని పోలిన విధంగా లేదా కేంద్ర ప్రభుత్వం/ రాష్ట్ర ప్రభుత్వాలు/ స్థానిక సంస్థలతో అనుబంధం ఉన్నట్లుగా తప్పుదారి పట్టించే అభిప్రాయం కలిగించే టైటిల్స్ ధృవీకరించబడవు.

xiii) దేశంలోని నియంత్రణ/ అమలు విభాగాల పేర్లను ఉపయోగించే టైటిల్స్- 'పోలీస్', 'బ్యూరో', ఇన్వెస్టిగేషన్ డిపార్ట్ మెంట్', 'విజిలెన్స్', 'సిఐడి', 'సిబిఐ' తదితరాలు- సంబంధిత శాఖకు మినహా ధృవీకరించబడవు.

xiv) దేశ ప్రస్తుత/ మాజీ రాష్ట్రపతులు మరియు ప్రధానమంత్రులు, ప్రచురణ నమోదు కావలసిన రాష్ట్రంలోని ప్రస్తుత గవర్నర్ మరియు ముఖ్యమంత్రి, ప్రస్తుత భారత ప్రధాన న్యాయమూర్తి, కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ మరియు ప్రధాన ఎన్నికల కమిషనర్ పేర్లతో కూడిన టైటిల్స్.

xv) జాతీయ నాయకుల పేర్లతో కూడిన లేదా ప్రముఖ జాతీయ నాయకుల పేర్లను పోలిన టైటిల్స్, ప్రభుత్వ అధినేతలు, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల కార్యనిర్వాహకుల

పేరిట టైటిల్స్ ధృవీకరించబడవు. అయితే, **సంబంధిత సంస్థ** దరఖాస్తు చేస్తే గుర్తింపు పొందిన జాతీయ మరియు ప్రాంతీయ రాజకీయ పార్టీల పేర్లు పరిగణించబడతాయి.

xvi) ఇప్పటికే నమోదై ఉన్న వార్తా పత్రికలను కలిపిన టైటిల్స్, ఇప్పటికే ఉన్న రెండు లేక అంతకంటే ఎక్కువ పేర్లను కలిపిన టైటిల్స్ లేదా కొత్త పేరును స్పష్టంగా భిన్నమైనదిగా చూపించలేని ఏదైనా ప్రస్తుత టైటిల్ లోని ఒక భాగం ధృవీకరించబడవు. ఇప్పటికే మనుగడలో ఉన్న ఓ టైటిల్ లోని రెండు పదాల మధ్య మరో పదాన్ని చేరిస్తే అది పాత పేరుకు సారూప్యంగానే పరిగణింపబడుతుంది, అర్థంలో చెప్పుకోదగ్గ తేడా వ్యక్తమైతే తప్ప.

xvii) భాష, స్థలం, ప్రచురణ మరియు పీరియాడిసిటీతో సంబంధం లేకుండాఇప్పటికే ఉన్న టైటిల్ లోని పదాలనే కలిగిన కొత్త టైటిల్స్- ఆ పదాల వరుస క్రమం అలాగే ఉన్నా మారినా సరే- పరిగణింపబడవు.

xviii)**ఇప్పటికే ఉన్న టైటిల్** కు ముందు లేక తర్వాత.. నగరం, రాష్ట్రం, పీరియాడిసిటీ, భాష, ప్రీపొజిషన్లు/విశేషణాలు, ఆర్టికల్స్ (A, An, The) తదితరాలను చేర్చి ప్రతిపాదించిన టైటిల్స్ ధృవీకరించబడవు. ఉదాహరణలు ఇవి: ద టైమ్స్, డెయిలీ, దైనిక్, వీక్లీ, వి/వార్త, ఆజ్, టుడే, ఎక్స్ ప్రెస్, న్యూస్, ఖబర్, సమాచార్, బులెటిన్, డైరీ, ఇండియా, నేషనల్, రాష్ట్రీయ తదితరాలు.

xix) **ఇప్పటికే ఉన్న టైటిల్స్** కు ముందు లేక తర్వాత పీరియాడిసిటీ లేదా ప్రతిపాదిత ప్రచురణా భాషను చేర్చడం ద్వారా రూపొందించే టైటిల్స్ ధృవీకరించబడవు.

xx) పోటీ పరీక్షలు లేదా స్టడీ మెటీరియల్/ శిక్షణ మెటీరియల్ మాత్రమే లక్ష్యంగా ఉన్న సమాచారంతో ప్రతిపాదించే ప్రచురణల టైటిల్స్ ధృవీకరించబడవు.

xxi) ఇప్పటికే ఉన్న ఒక టైటిల్ తో శబ్ద సారూప్యం కనిపించే టైటిల్స్, ప్రతిపాదిత టైటిల్ స్పెల్లింగ్ భిన్నంగా ఉన్నా సరే, ధృవీకరించబడవు.

(16) దరఖాస్తుదారుల మార్గనిర్దేశన కోసం ఇతర సూచనలు/ నియమాలు:

(ఎ) యజమాని/ ప్రచురణకర్త **టైటిల్ ధృవీకరణ పొందిన ఒక సంవత్సరం కాల వ్యవధి లోపు రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్ పేపర్స్ (ఆర్ఎస్ఐ) కార్యాలయంలో టైటిల్ నమోదు(రిజిస్ట్రేషన్) చేయించుకోవాలి.**ధృవీకరణ పొందిన టైటిల్ ఒక సంవత్సరం లోపు రిజిస్టర్ కాని పరిస్థితుల్లో, అది **డీ బ్లాక్ చేయబడుతుంది మరియు ఇతర దరఖాస్తుదారులకు అందుబాటులోకి వస్తుంది.**

(బి) టైటిల్ వెరిఫికేషన్ కోసం ఒక దరఖాస్తు ప్రాసెసింగ్ లో ఉన్న సమయంలో లోటుపాట్లపై ఓ **డిస్క్రెపెన్సీ (తేడా) లేఖ** (డి/ఎల్) జారీ అయితే,సదరు లేఖ జారీ అయిన 60 రోజుల లోపు దరఖాస్తుదారు సమాధానం ఇవ్వవలసి వుంటుంది. నిర్దేశిత సమయం లోపు సమాధానం రాకపోతే ఆ దరఖాస్తు తిరస్కరించబడుతుంది.అలాంటి కేసులలో సంబంధిత జిల్లా మేజిస్ట్రేట్ ఆమోదంతో సరికొత్త దరఖాస్తును సమర్పించవలసి ఉంటుంది.

(సి) డిస్క్రెపెన్సీ లేఖలు ఆర్ఎన్ఐ వెబ్ సైట్ లో అందుబాటులో ఉన్నాయి. **డిస్క్రెపెన్సీ లేఖకు సమాధానాన్ని సమర్పించడంలో జాప్యానికి డిస్క్రెపెన్సీ లేఖను స్వీకరించకపోవడం ఓ కారణంగా పరిగణించబడదు**.

(డి) గతంలో తన సొంతమైనా తర్వాత డీబ్లాక్ అయిన టైటిల్ పైన దరఖాస్తుదారు (అతను లేదా ఆమె) ఎలాంటి యాజమాన్య హక్కులూ కోరలేరు. బ్లాక్ చేసిన టైటిల్ ను ఏ దరఖాస్తుదారుకైనా ధృవీకరించడం అన్న ప్రక్రియ ప్రస్తుత మార్గదర్శకాలు, నిబంధనలకు అనుగుణంగా జరుగుతుంది.

(ఇ) ఒకసారి ఒక దరఖాస్తు తిరస్కరణకు గురైతే, ఆ దరఖాస్తుదారు ఫార్వార్డింగ్ అథారిటీ ద్వారా తాజాగా దరఖాస్తును సమర్పించవలసి వుంటుంది. ఫార్వార్డింగ్ అథారిటీ నుంచి సరైన నిర్ధారణ లేకుండా దరఖాస్తుదారు నుంచి నేరుగా వచ్చే టైటిల్ ప్రతిపాదనలను ఆర్ఎన్ఐ పరిగణనలోకి తీసుకోదు.

(ఎఫ్) ధృవీకరించిన పేరు నమోదు (రిజిస్టర్) కాకపోతే, కారణాలను రాతపూర్వకంగా రికార్డు చేసిన తర్వాత, దాన్ని రద్దు చేసే అధికారం ప్రెస్ రిజిస్ట్రార్ కు ఉంటుంది.

(జి) ఏపైనా విధానపరమైన జాప్యాలు మరియు తిరస్కరణలను నివారించడానికి, పేరు ధృవీకరణ కోసం దరఖాస్తు చేసే సమయంలో మార్గదర్శకాలకు కచ్చితంగా కట్టుబడి ఉండాలని దరఖాస్తుదారులకు సూచించడమైనది.

(హెచ్) 'అదే లేదా అలాంటిదే' అనే అన్వయింపులో ఎలాంటి సందేహాలు వ్యక్తమైనా, ప్రెస్ రిజిస్ట్రార్ దే తుది నిర్ణయం.

(ఐ) జర్నల్స్ ప్రచురణ కోసం వ్యక్తుల పేరిట టైటిల్స్ ధృవీకరణ జరగదు. ఆర్గనైజేషన్లు/ ఇనిస్టిట్యూషన్లు/ సొసైటీల పేరిట మాత్రమే జర్నల్స్ ధృవీకరణ జరుగుతుంది. అలాంటి కేసులలో టైటిల్ కు ముందు సదరు ఇనిస్టిట్యూషన్/ ఆర్గనైజేషన్/ కంపెనీ

పేరు చేర్చాలి. ఒకే లేదా అలాంటి అంశం పైనే ఉండే అనేక జర్నల్స్ మధ్య తేడాలను స్పష్టంగా గుర్తించడానికే ఇది.

(జె) ప్రచురణ లోని విషయం 'వార్తలు మరియు ప్రజా సమాచారంపై వ్యాఖ్య' కేటగిరీ పరిధిలోకి రాకపోయినా లేక టైటిల్ దరఖాస్తు సమయంలో ప్రస్తావించిన విషయ స్వభావాలతో ఆ ప్రచురణలోని విషయం సరిపోలకపోయినా, ధృవీకరించిన టైటిల్ రిజిస్ట్రేషన్ కంటే ముందే రద్దు చేయబడవచ్చు.

(కె) ఒకవేళ ఓ ప్రభుత్వ శాఖ/ ప్రభుత్వ సంస్థ ఒక వార్తాపత్రిక/ ప్రచురణను తేవాలన్న ప్రతిపాదన ఉంటే, సదరు టైటిల్ ధృవీకరణ కోసం ఆ శాఖాధిపతి దరఖాస్తు చేయవలసి ఉంటుంది. ఆ శాఖాధిపతి పేరిట మాత్రమే టైటిల్ ధృవీకరణ జరుగుతుంది.

(17) **Disclaimer:** ప్రతిపాదిత వార్తా పత్రిక/పీరియాడికల్ కోసం చేసే టైటిల్ ధృవీకరణ, కేవలం సదరు వార్తాపత్రికను పి.ఆర్.బి. చట్టం 1867 కింద రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్ పేపర్స్ వద్ద నమోదు చేయడానికి ఉద్దేశించినది మాత్రమే. దాని అర్థం ఆ టైటిల్ ను ట్రేడ్ మార్కు/ బ్రాండ్ నేమ్, కంపెనీ పేరుగా ఆమోదించినట్లు కాదు. ఆయా ప్రయోజనాల కోసం అవసరమైన అనుమతులను, దరఖాస్తుదారులు సంబంధిత అధికార వర్గాల నుంచి సంబంధిత చట్టాల – ట్రేడ్ మార్క్ చట్టం, కంపెనీల చట్టం తదితరాల-లోని ప్రొవిజన్ల కింద పొందవలసి ఉంటుంది. **ఈ విషయంలో ఏ వివాదమైనా సంబంధిత రెండు పార్టీల మధ్య వివాదాంశం అవుతుంది గాని, అందులో రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్ పేపర్స్ ఆఫ్ ఇండియా ఏ విధంగానూ పార్టీ కాబోరు.**

***